31 వరకు ఫుడ్ ఫెస్టివల్

గచ్చిబౌలి: ఈ నెల 31వ తేదీ వరకు అబ్సొల్యూట్ బార్బెక్యూస్‌లో దేశ, విదేశీ వంటకాలతో కూడిన 'సీ ఫుడ్ ఫెస్టివల్' కొనసాగుతుందని ఆ హోటల్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ టెరిటరీ మేనేజర్ రామ్‌రంజన్ మంగళవారం తెలిపారు. నగరంలోని 13 శాఖల్లో ఈ ఫెస్టివల్ జరుగుతోందన్నారు. పిల్లలతో పాటు పెద్దల కోసం ప్రత్యేక వంటకాలతో పాటు సింగ పూర్ డిషెస్ కూడా అందుబాటులో ఉంటున్నా యన్నారు.

నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

మాదాపూర్: శిల్పారామంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు వాగ్గేయకారులు శ్రీ త్యాగరాజ ఆరా ధనోత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కర్ణాటక సంగీత సంప్రదాయంలో కృ తులు, దివ్యనామ సంకీర్తనలు, పంచరత్న కీర్తనల ఆలాపన ఉంటుందన్నారు. సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంఫీ థియేటర్‌లో కచేరీలు ఉం టాయని నిర్వాహకులు చెప్పారు.

15వ రోజుకు చేరిన విద్యార్థుల ధర్నా

ఏజీవర్సిటీ: ఉద్యానవన విశ్వవిద్యాలయాలకు చెం దిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవ నాలకు కేటాయించవద్దని ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 55 ను రద్దు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యార్థులు చేస్తున్న ధర్నా 15వ రోజుకు చేరుకుం ది. వీరికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యా ర్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానవన భూములపై అశ్రద్ధ వహిస్తే తీరని నష్టం వాటిలుతుందని రాష్ట్ర వ్యవసాయ రంగానికి భవిష్యత్తులో పరిశోధనలు, నూతన వంగడాల ఆవిష్కరణలకు ఇది చెంపపె ట్టులాంటిదని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ఆందోళన బాట పట్టాల్సివస్తుందని అన్నారు.

చిత్రం చెప్పిన ముచ్చట

'పరీక్షా పే చర్చా'లో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు

రాయదుర్గం: యోగాతో పాటు పరీక్షల భయం పోగొట్టడం, నవ్వు ప్రాధాన్యం, అంత రిక్షయానం.. ఇలాంటి అంశాలపై నిర్వహిం చిన పెయింటింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని కేంద్రీయ విద్యాలయలో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో భాగంగా అంతర్ పాఠశాలల విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కేం ద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జితేంద్రకు మార్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్ర మంలో వివిధ పాఠశాలలకు చెందిన 9వ తర గతి, ఆపై తరగతుల విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదు వుతో పాటు ఇతర రంగాలలో రాణించేలా



పోటీలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ప్రోత్సహిస్తున్నామన్నారు. అందులో భాగం గానే వివిధ పాఠశాలల విద్యార్థులను పేయిం టింగ్ పోటీల్లో భాగస్వాములను చేశామని చెప్పారు. పోటీలకు 100 మంది విద్యార్థులు



విజేతకు బహుమతి అందిస్తోన్న ప్రిన్సిపాల్ జితేంద్రకుమార్

హాజరు కావడం విశేషం.

పెయింటింగ్ విజేతలు వీరే..

మొదటి స్థానంలో డీపీఎస్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి కావ్య రాణి, రెండో స్థానంలో



విద్యాంజలి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జి.నవ్య, మూడో స్థానంలో ఆర్చర్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి సాయి సంజన్, నాల్గవ స్థానంలో కేంద్రీయ విద్యాలయ గచ్చిబౌలికి చెందిన భవిత వేముల, ఐదో స్థానంలో కేంద్రీయ విద్యా లయ హెచ్‌సీయూ విద్యార్థిని సాహితి నిలిచారు. విజేతలకు బహుమతులతో పాటు మరికొంత మందికి ప్రశంసాపత్రాలు అందిం చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.
















విద్యార్థులు వేసిన చిత్రాలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: కొండాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కార ణంగా నేడు(బుధవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సైబర్ వ్యాలీ, సైబర్ విలేజ్, సంకల్ప అపార్ట్‌మెంట్స్, వసంత విల్లాస్ పరిసర ప్రాంతాలతో విద్యుత్ సరఫరా ఉండదు.

◆ 11కేవీ అలేఖ్యా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు న్యాక్ ఎంట్రెన్స్ రోడ్డు పరిసర ప్రాంతాలు, ఇజ్జ త్‌నగర్ విలేజ్, అన్నమాచార్య టెంపుల్ పరిసరాల్లో విద్యుత్ ఉండదు.

వైట్‌ఫీల్డ్ పరిధిలో..

మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కిషోర్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు గచ్చిబౌలి, జనార్దన్ హిల్స్, డైమండ్ హిల్స్, గుల్షన్‌నగర్ కాలనీ, గచ్చి బౌలి మెయిన్ రోడ్డు, లుంబినీ పార్కు, ఎన్‌సీసీ అపార్ట్‌మెంట్స్, ఎం టైర్ బాబుఖాన్ లేన్, హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

నల్లగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో...

విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి 12 వరకు నేతాజీనగర్, గుల్‌మోహర్ పార్కు కాలనీ, డాక్టర్స్ కాలనీ ప్రాం తాలలో విద్యుత్ సరఫరా ఉండదు.

◆ గుల్‌మోహర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్, సర్కిల్ ఆఫీస్ కార్యాలయం, ఎంఆర్ఓ కార్యాలయం, గుల్‌మోహర్ పార్కు ప్రధాన రోడ్డు ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదు.

గచ్చిబౌలి: సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మలు కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30 గం టల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు గచ్చిబౌలి, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్, ప్రశాంత్ హిల్స్, మధురానగర్, సైబ రాబాద్ కమిషనరేట్, జయభేరి పైన్‌వ్యాలీ, రాయదుర్గం పోలీస్‌స్టేషన్, ఆర్టే ఆస్పత్రి, ఓరియాన్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

శేరిలింగంపల్లి: పాపిరెడ్డి కాలనీ, ఆర్‌జీకే ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తారాన గర్ ఏఈ సుమన్ తెలిపారు.

◆ 11 కేవీ పాపిరెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాపిరెడ్డి కాలనీ, స్ప్రింగ్ వ్యాలీ, భాగ్యలక్ష్మి కాలనీలోల్ విద్యుత్ ఉండదు.

◆ 11 కేవీ ఆర్‌జీకే, రాజీవ్ స్వగృహ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 గం టల నుంచి 4 వరకు రాజీవ్ గృహకల్ప బ్లాక్స్, రాజీవ్ స్వగృహ ఆరంభ టౌన్‌షిప్‌లో విద్యుత్ ఉండదు.

మియాపూర్: రెడ్డికాలనీ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ హరీశ్‌సింగ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుం చి సాయంత్రం 4 వరకు బస్ డిపో-1, బీకే ఎన్‌క్లేవ్, సాయిజ్యోతి నగర్, శ్రీజా బృందావనం కాలనీ, రెడ్డి కాలనీ, సెంటియా స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. మదీనాగూడ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్వర్ణపురి కాలనీ, హెచ్ఎంటీ కాలనీ, మక్త, పీఏనగర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, ఆర్టీసీ కాలనీ, పీఎస్ఆర్ హిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

హఫీజ్‌పేట్: వేమన కాలనీ సబ్‌స్టేషన్ పరిధి 11 కేవీ ఫీడర్ల పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి మంగళ వారం తెలిపారు. పీజేఆర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పీజేఆర్ ఏరియా, రోడ్డు నెంబర్లు 1, 3, 5, 7, 10, 12 తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదు. భవానీపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు భవానీపురం, శంకర్‌నగర్, వేమన కాలనీ, విల్లాస్, వీకర్ సెక్షన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు.. టమోట 20-25, పచ్చిమిర్చి 50-60, బెండ 50-60, కాకర 60, దొండ 30-40, దోస 40, ఆలు 25, చామ 70, కీర 20-30, బీర 50, వం కాయ 30, గోకర 60, బీన్స్ 40, బీట్‌రూట్ 30-40, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 30, క్యారెట్ 50, చిక్కుడు 30-40, ఉల్లిగడ్డ 100(4-5 కేజీలు), ములక్కాయ 10 , క్యాలీఫ్లవర్ 30, సొరకాయ(కేజీ) 20-30, అల్లం 160, వెల్లుల్లి 280.

గీతం విద్యార్థినికి డాక్టరేట్



పటాన్‌చెరు: గీతం విశ్వవిద్యాలయంలోని మేనేజ్ మెంట్ విభాగ పరిశోధక విద్యార్థిని పుష్ప డాక్టరేట్ అందుకున్నారు. పారిశ్రామికవేత్తల విజయం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై ఆమె చేసిన ప్రత్యేక అధ్యయనంపై ఈ డాక్టరేట్ వచ్చిం దని గైడ్స్‌గా వ్యవహరించిన డాక్టర్ నాగప్రియ, ప్రొఫెసర్ లక్ష్మణ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆమెను అదనపు ప్రొఫెసర్ డీఎస్‌రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ తదితరులు అభినందించారు.

క్రీడాకారిణికి సన్మానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్ లీగ్‌లో కత్తి సాము విభాగంలో బంగారు పతకం సాధించిన శ్రీవల్లిని భారతిన గర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన డివిజన్లోని మాక్స్ సొసైటీ కాలనీకి చెందిన క్రీడాకారిణి శ్రీవల్లి బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. నాయకులు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

పటాన్‌చెరు టౌన్: సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. మం గళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలో నర్రబస్తీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశిం చారు. అలాగే మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్న దాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌తో పాటు పాల్గొన్నారు.

ఎంజీఐటీకి 'ఏ' రేటింగ్

మణికొండ: ఎన్‌పీటీఈఎల్, ఐఐటీ మద్రాస్ నిర్వహించిన ఆన్‌లైన్ పరీ క్షల్లో గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎం జీఐటీ) కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించటంతో కళా శాలకు ఏ రేటింగ్ దక్కిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జూన్- డిసెంబర్ సెమిస్టర్ పరీక్షల నేప థ్యంలో ఆన్‌లైన్ పరీక్షలలో 262 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో 73మంది టాపర్లుగా, 10 మంది గోల్డ్ మెడల్‌లు, 107 మం ది సిల్వర్, 85మంది ఎలైట్ పత్రాలను పొందారని వివరించారు.

టౌన్ ప్లానింగ్ అధికారి నియామకం

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారిగా సం తోష్‌సింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదేశాలు రావటంతో ఆయన మంగళవారం విధుల్లో చేరారు. గతంలోనూ ఆయన మణికొండ టీపీఓగా పనిచేశారు. మణికొండ లాంటి మున్సిపాలిటీకి అనుభవజ్ఞుడైన అధికారి కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం నుంచి బదిలీ చేసింది. ఇప్పటి వరకు మణికొండ, నార్సింగి, వికారాబాద్ మున్సిపాలిటీ లకు కలిపి టీపీఎస్‌గా పనిచేస్తున్న మణిహారికను రెండు మున్సిపాలి టీలకు పరిమితం చేయటంతో పాటు మణికొండలో రోడ్ల వెడల్పు అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు కమిషనర్ కె.ఫల్గుణ్‌కుమార్ తెలిపారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సాయి ఐశ్వర్య కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, తదితరులు

రాయదుర్గం: నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజ న్‌లోని సాయివైభవ్ కాలనీ, సాయిఐశ్వర్య కాల నీలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళ వారం పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కాలనీలు, బస్తీలలో పాదయా త్రలు చేస్తామన్నారు. సాయిఐశ్వర్య కాలనీ నుంచి వచ్చే నాలా కుచించుకోవడంతో వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవుతు న్నాయని చెప్పారు. నాలా విస్తరణ పనులను వెం టనే చేపడతామని చెప్పారు. అధికారులు కూడా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచిం చారు. అనంతరం విద్యుత్ సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేయగా.. ఒక సబ్‌స్టేషన్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ప్రతి కాలనీ, బస్తీల్లో డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, విద్యుత్ దీపాల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈ రమేశ్, విశాలాక్షి, గోపాలకృష్ణ, ఏఈలు జగదీశ్, వేణుగోపాల్, ఏఎంఓహెచ్ నగేశ్ నాయక్, నాయ కులు గణేశ్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, చెన్నం రాజు, నరేశ్, జంగయ్య, రాజు ముదిరాజ్, రమేశ్ గౌడ్, నారాయణ, గోవింద్, సత్యనారాయణ, పద్మావతి, శ్రీనివాస్, భాగ్య, కిరణ్, మల్లికార్జున్, భాస్కర్‌చౌదరి, సురేందర్, పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



కాల్వ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మియాపూర్: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమా ణాలు పాటించాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. మియాపూర్ డివిజన్ పరి ధిలోని డోవా కాలనీలో వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. వరద నీటి కారణంగా కాలనీ ముం పునకు గురవుతోందన్నారు. కాలనీవాసుకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టామ న్నారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, విద్యార్థులు తదితరులు

శేరిలింగంపల్లి: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని నల్లగండ్లలో మం గళవారం ఘనంగా నిర్వహించారు. కాం గ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర కీలకమైందన్నారు. యువత నేతాజీ చూపిన బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకృష్ణ యాత్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, ప్రతినిధులు బాలరాజ్ యాదవ్, యాదగిరి, శివగౌడ్, విజయేంద ర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజు ముదిరాజ్, బాలకృష్ణ, ప్రవీణ్ ముదిరాజ్, జగదీశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

భాషల వెనుక వ్యవస్థీకృత నిర్మాణం

పద్మశ్రీ అన్వితా అబ్బి

రాయదుర్గం: భాష అనేది విజ్ఞాన భాండాగారమని కెనడాలోని సైమన్ ఫ్రెజర్ యూనివర్సిటీ లింగ్వి స్టిక్స్ ప్రొఫెసర్ పద్మశ్రీ అన్వితా అబ్బి తెలిపారు. గచ్చిబౌలి ఉర్దూ విశ్వవిద్యాలయంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ చైర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ వైవిధ్యం భాష అండ్ సంస్కృతి' అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్వితా మాట్లాడారు. భాష అనేది అర్థం చేసుకోవ డానికి, విశ్లేషించడానికి సహాయపడే సాధనమ న్నారు. అన్ని భాషల వెనుక ఒక వ్యవస్థీకృత నిర్మాణం ఉంటుందని తెలిపారు. మనదేశంలో కనీసం 800 నుంచి 1000 భాషలు ఉన్నాయని, ఆయా భాషలలో ఉన్న సంస్కృతి గొప్పదని చెప్పారు. భాషావేత్తలను స్పీచ్ డిటెక్టివ్‌లుగా అభివ ర్ణించారు. మాతృభాషల ప్రాముఖ్యత గురించి



సమావేశంలో పాల్గొన్న సయ్యద్ ఐనుల్ హసన్, పద్మశ్రీ అన్వితా తదితరులు

మాట్లాడుతూ చాలా మంది పాఠశాలలకు వెళ్లకుం డానే సొంత భాషను నేర్చుకోవడం గొప్పవిష యమన్నారు. భాషావేత్తల కృషిని ఈ సందర్భంగా ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ అభినందించారు. కార్యక్రమంలో 'మనూ' ఓఎస్‌డీ-1 ప్రొఫెసర్ షుగుఫ్తా షాహీన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్, మౌలానా కలామ్ ఆజాద్ చైర్ ప్రొఫెసర్ సయ్యద్ ఇంతియాజ్ హస్నైన్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయులే మనకు ఆదర్శం



సీవీరామన్ ప్రతిమను ఆవిష్కరించిన ప్రొఫెసర్ బీజేరావు

రాయదుర్గం: మహనీయుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీజేరావు పేర్కొ న్నారు. హెచ్‌సీయూ క్యాంపస్‌లో మంగళవారం సర్ జేసీ బోస్, సర్ సీవీ రామన్ ప్రతిమలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం బీజేరావు మాట్లాడుతూ.. భౌతిక శాస్త్రవేత్తలు సర్ జేసీ బోస్, సర్ సీవీ రామన్ ప్రతిమలను ఒకే రోజు క్యాం పస్‌లో ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌లో సర్ జేసీ బోస్ ప్రతిమ కలిగి ఉండటం దేశంలోనే అరుదని తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

మాదాపూర్: ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటూ నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్‌లో మంగళ వారం స్థానికులతో కలసి ఆయన పాద యాత్ర చేశారు. ఈ సందర్భంగా జగదీ శ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీలు, బస్తీల్లో అభివృద్ధి పనులకు సంబంధిం చిన అధికారులతో మాట్లాడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, మహిపాల్ యాదవ్, కృష్ణగౌడ్,



పాదయాత్ర చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

శ్రీనివాస్ గౌడ్, మానెపల్లి సాంబశి వరావు, బ్రహ్మయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, శ్యామ్, లోకేశ్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై కార్మికుల వినూత్న ర్యాలీ



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

కార్మికులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్లలో వెళ్లేవారు ఖచ్చితంగా సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో అపర్ణా సరోవర్ నిర్మాణ సంస్థ సీనియర్ మేనేజర్ సేఫ్టీ

శేరిలింగంపల్లి: రోడ్డు భద్రతా వారోత్స వాల్లో భాగంగా అపర్ణా సరోవర్ జైకాన్ కార్మికులు వినూత్నంగా ర్యాలీ తీశారు. ఓ కార్మికుడు యముడి వేషధారణలో రోడ్డుపై నడుస్తూ ద్విచక్ర వాహనదారు లకు హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించాడు. మొత్తం 400 మంది రమేశ్ రెడ్డి, సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్) హేమంత్ కుమార్, మేనేజర్(ప్రాజెక్ట్స్) హరిబాబు, సీనియర్ ఇంజినీర్ కన్‌స్ట్ర క్షన్స్ ప్రతినిధులు అనిల్‌కుమార్, ఉమా మహేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ సేఫ్టీ ఇంజినీర్ కృష్ణ, సీనియర్ సూపర్‌వైజర్ తారక్ పాల్గొన్నారు.

విద్యావేత్తలు సన్నద్ధం కావాలి



ఆన్‌లైన్ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

రాయదుర్గం: వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్క రించడంలో విద్యావేత్తలను సన్నద్ధం చేయాలని న్యూఢిల్లీలోని యునెస్కో ప్రాంతీయ కార్యాలయ సోషల్ అండ్ హ్యూమన్ సైన్సెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐశ్వర్య సెహగల్ పేర్కొన్నారు. గచ్చిబౌలి హెచ్‌సీయూలో యునెస్కో చైర్ ఇన్ వల్నరబిలిటీ స్టడీస్, తిరుచిరాపల్లిలోని హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో 'సంక్షోభ సాహిత్యాన్ని చదవడం, పరిశోధించడం' అనే అం శంపై ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఐశ్వర్య ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ.. ప్రపంచ పౌరసత్వం, భాగస్వామ్య మానవత్వపు భావాన్ని పెంపొందిం చే క్రమంలో విద్య కీలకంగా మారిందన్నారు. ఐక్య రాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఎఫ్‌డీపీ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ యునెస్కో చైర్ ప్రొఫెసర్ ప్రమోద్ కే నాయక్, యునెస్కో చైర్ ఫ్యాకల్టీ ఫెల్లో ప్రొఫెసర్ అన్నా కురియన్, డాక్టర్ వీకే కార్తీక, తిరుచిరాపల్లి ఎన్ఐటీ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.కుమరేషన్, ఎన్ఐటీ హ్యూమా నిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ హెచ్ఓడీ ప్రొఫెసర్ ఆర్ మురుగేషన్తో పాటు పలు దేశాలకు చెందిన వివిధ యూనిర్సిటీల ప్రతినిధులు దాదాపు 550 మంది పాల్గొన్నారు.

నిరంతరం కృషితో ఉన్నతస్థాయికి..

ఓయూ ప్రొఫెసర్, లా సెట్ కన్వీనర్ విజయలక్ష్మి




మాట్లాడుతున్న విజయలక్ష్మి

పటాన్‌చెరు టౌన్: నిరంతర కృషితో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్(ఫ్యాకల్టీ ఆఫ్ లా) ప్రొఫెసర్, లా సెట్ కన్వీనర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముత్తంగి విశ్వభారతి లా కళాశాలలో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. అంతకుముందు లా కళాశాల ప్రిన్సిపాల్ భవాని, అధ్యాపకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడు తూ.. లా అనేది సమాజంలో ప్రతి ఒక్కరికీ అవస రమన్నారు. విద్యార్థులు రెగ్యులర్‌గా కళాశాలకు వచ్చి పాఠాలు వింటే సబ్జెక్టులపై పట్టు సాధిం చవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు అంబర్, గురుమూర్తి, వర్ష, రమ్య, కీర్తి అన్వి, పూనం, లా మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ సమస్యలు సృష్టించొద్దు

పటాన్‌చెరు : ప్రొటోకాల్ సమస్యలు సృ ష్టించొద్దని రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారిక కార్యక్రమాల పర్యటనలో పోలీస్ ఎస్కార్ట్‌ను తొలగించడం.. అధి కార పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి అధికారిక సమావేశాల్లో ప్రొటోకా ల్‌కు విరుద్ధంగా పాల్గొనడం తదితర చర్యల కారణంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన



రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

వెంట నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఉన్నారు.

వైయస్సార్ కాలనీని అభివృద్ధి చేస్తాం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బొ ల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి చెప్పారు. మంగళవారం వారు వార్డు కౌన్సిలర్ సతీ శ్‌తో కలసి కాలనీలో పర్యటించి సమస్యల గురించి తెలుసుకున్నారు. చైర్‌పర్సన్ రోజారెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సం గారెడ్డి, ఏఈ శ్రీకాంత్, ప్రశాంత్, వినోద్, వీరారెడ్డి, రఘు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.